జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 20-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 129 పేజీలు: 8 వెల: రూ.7

# నగరంలో.. దొంగలు పడ్డారు



*** పీఎన్ కాలనీలో చోరీ * తాళాలు వేసివున్న రెండిళ్లతో దొంగతనం * నిద్దరోడుతున్న పోలీ నిఘా * పలుచోట్ల పనిచేయని సీసీ కెమెరాలు**



**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 19 (వార్త):** నగరంలో దొంగలు పడ్డారు.. చేతివాటం ప్రదర్శించి దొరికిన కాడికి ఎత్తుకుపోయారు. ఇటీవల ఈ చోరీలు ఎక్కువ కావడంతో శివారు ప్రాంతాలకు చెందిన నగరవాసులు భయాందోళన చెందుతున్నారు. రాత్రివేళ పోలీసు గస్తీ తక్కువగా ఉండడంతో దొంగలు తమ పనికానిచ్చేస్తున్నారు. గతంలో పోలీసులు రాత్రివేళ బీట్ నిర్వహించేవారు. పోలీసులు వాహనంపై తిరుగుతూ గస్తీ కాసేశారు. సైరన్ మోగిస్తూ వీధుల్లో తిరిగేవారు. ప్రస్తుతం పోలీసు వాహనం జాడే లేదు. దీనికితోడు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో కూడా తెలియని పరిస్థితి ఉంది. బుధవారం రాత్రి నగరంలోని పీఎన్ కాలనీలో తాళాలు వేసి ఉన్న రెండు ఇళ్లల్లో దొంగలు చోరీకి తెగబడ్డారు. 10వ లైన్‌లో కె.రామ్మూర్తి, రమాదేవి దంపతులు నివాసముంటున్నారు. రామ్మూర్తి కొల్లివలసలో, రమాదేవి కోటబొమ్మాళిలోఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. గత శనివారం కుటుంబంతో కలసి బెంగళూరు వెళ్లారు. గురువారం ఉదయం పనిమనిషి రమణమ్మ వెళ్లగా ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో సామాన్లు చిందరవందరగా ఉండటం గమనించి స్థానికులకు చెప్పింది. వారు వెళ్లి చూడగా దొంగతనం జరిగిందని గుర్తించి డయల్ 100కు సమాచారం అందించారు. టూటౌన్ సీఐ ఉమామహేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇంటి యజమానులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. ఇదే కాలనీ 3వ లైన్‌లో రిటైర్డ్ టీచర్ బొడ్డేపల్లి రామారావు నివాసం ఉంటున్నారు. ఈయన కుమారుడు సీఐగా పని చేస్తున్నారు. మంగళవారం రామారావు, అతని భార్య ఇంటికి తాళం వేసుకుని ఊరెళ్లారు. బుధవారం అర్ధరాత్రి వారి ఇంట్లో కూడా దొంగలు పడ్డారు. బీరువాలోని రెండున్నర కేజీల వెండి, అరతులం బంగారం దొంగలించారు. అలాగే నగరానికి చెందిన కస్పా సాయిరాం తోటి ఉద్యోగి కూర్మాపు ఢిలీశ్వరరావుతో కలసి విశాఖ-బి కాలనీలోని సాయిబాబా గుడికి వెళ్లాడు. తన బ్యాగును ఆలయం బయట ఢిల్లీశ్వరరావు బైక్‌పై ఉంచి బాబాను దర్శించుకోవడానికి లోపలకు వెళ్లారు. దర్శనం అనంతరం బయటకు రాగా బ్యాగు కనిపించకపోవడంతో సాయిరాం అంతా వెతికారు. ఆలయ కమిటీ సభ్యుల ద్వారా సీసీ ఫుటేజి పరిశీలించారు. ఓ వ్యక్తి హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనంపై బ్యాగు తీసుకెళ్లడం రికార్డు అయ్యింది. దీంతో సాయిరాం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## మళ్లీ దాసన్నకే..
# జిల్లా పగ్గాలు

*** శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా కృష్ణదాస్**
*** పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా సీతారాం**
*** నియమించిన వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19 (వార్త:** వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా మళ్లీ నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్‌ను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి నియమిం చారు. అలాగే శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అద్యక్షుడిగా మాజీ స్పీకర్, ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే తమ్మినేని సీతారాంను నియామకం చేపట్టారు. అలాగే వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడిగా శత్రుచర్ల పరీక్షిత్‌రాజును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు నియమించారు.

## సిక్కోలు నేతలతో జగన్ సమీక్ష

**పలాస, సెప్టెంబర్ 19 (వార్త):** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి గురువారం శ్రీకాకుళం జిల్లా వైసీపీ నాయకులతో సమావేశమయ్యారు, ఎన్నికల అనంతరం నియోజకవర్గాల్లో పరిస్థితులు తదుపరి కార్యాచరణ వంటి అంశాలపై చర్చించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఐదేళ్ల పాటు ప్రజల్లో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షులుగా ధర్మాన కృష్ణదాస్ అలాగే పార్లమెంటరీ అధ్యక్షులుగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంలుగా ప్రకటించారు. సమావేశంలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, కంబాల జోగులు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వైసీపీ నేత పేరాడ తిలక్, జడ్పీ చైర్‌పర్సన్ పాల్గొన్నారు.



## 'ఇది మంచి ప్రభుత్వం'..
# సిక్కోలు నుంచి శ్రీకారం

*** నేడు రాజపురంలో పాల్గొనున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు * లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లనున్న మంత్రి * పార్టీ నాయకులతో ముఖాముఖి * ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ * చివరి నిమిషంలో సీఎం పర్యటన వాయిదా**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19 (వార్త):** ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కవిటి మండలం రాజపురం గ్రామంలో శుక్రవారం పర్యటించాల్సివుండగా, చివరి నిమిషంలో వాయిదా పడింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల పూర్తయిన నేపథ్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట నిర్వహించే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం నుంచి ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే సీఎం చంద్ర బాబు హాజరుకాకపోవడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిని ప్రతి ఇంటికి చేరవేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నిర్వహించేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి గురువారం ఉదయం ఏడు గంటలకే రాజపురం చేరుకున్నారు. మధ్యాహ్నం వరకు అక్కడే ఉండి ఏర్పాట్లను జిల్లా ఉన్నతాధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలసి స్థానిక యంత్రాంగానికి ఈ సందర్భంగా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, ఆర్డీవో భరత్ నాయక్, ఏఎస్పి శ్రీనివాసరావు డిఎస్పి వివేకానంద, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, ఆర్‌అండ్బి ఎస్ఈ జాన్ సుధాకర్ తదితరులు ఉన్నారు.




## పలాసలో శ్రీరాం ఫైనాన్స్..
# రికవరీ ఏజెంట్ల వీరంగం

*** ఈఎంఐ కట్టలేదని చాకుతో దాడి**
*** పోలీసు కేసు నమోదు**




**పలాస, సెప్టెంబర్ 19 (వార్త):** శ్రీరామ్ చిట్టి ఫండ్ వద్ద రుణం తీసుకున్న వ్యక్తి ఈఎంఐలు చెల్లించలేదంటూ రికవరీ ఏజంట్ కత్తితో దాడి చేసిన ఘటన పలాసలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పలాసలోని బార్ అండ్ రెస్టారెంట్‌లో పని చేస్తున్న తాతారావు అనే వ్యక్తి శ్రీరాం ఫైనాన్స్‌లో లక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ప్రతి నెలా వాయిదా పద్ధతిలో ఈఎంఐ ద్వారా చెల్లించేవాడు. సెప్టెంబర్ నెలలో ఒక వాయిదాను సకాలంలో చెల్లించలేదు. ఈ నేపథ్యంలో శ్రీరాం ఫైనాన్స్ కు చెందిన నలుగురు రికవరీ ఏజెంట్లు బార్ అండ్ రెస్టారెంట్‌లోకి ఈఎంఐ ఎందుకు చెల్లించలేదని తాతారావును నిలదీశాడు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఓ రికవరీ ఏజెంటు చాకుతో తాతారావుపై దాడి చేశాడు. దీంతో బాధితులు కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. దీనిపై సీఐ దాడి మోహనరావును వివరణ కోరగా ఫిర్యాదు అందిందని, దర్యాప్తు చేస్తున్నామన్నారు. రుణరికవరీపై రికవరీ ఏజెంట్లు దాడి చేయడంపై బ్రాంచ్ మేనేజర్ దొర బాబును వివరణ కోరగా ఈ ఘర్షణకు సంస్థకు సంబంధం లేదని వెల్లడించారు. గొడవ జరిగినట్టు తమ దృష్టికి రాలేదని మరో మేనేజర్ చిట్టి దాట వేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సారవకోట పాఠశాలలో ఆటల పోటీలు

సారవకోట, సెప్టెంబరు 19(వార్త): సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి గ్రిగ్స్ పోటీలను ఎంఈవోలు రమణ, భూలక్ష్మి ప్రారంభించారు. ఈ మండల పరిధిలోని నాలుగు ఉన్నత, సవరబొంతు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వీరికి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి, మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఎంఈవోలు తెలిపారు.



# శభాష్ ..గోవింద్..!




**-ఎమ్మెల్యే మామిడిని అభినందించిన మంత్రి లోకేష్**

పాతపట్నం, సెప్టెంబరు 19(వార్త): పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. గురువారం ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ను కలసిన ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను సొంత నిధులతో పాతపట్నంలో ఏర్పాటు చేసినందుకు గోవిందరావును లోకేష్‌ను అభినందించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చినట్లు ఎంజీఆర్ తెలిపారు.

**వరద బాధితుల సహాయార్థం**

**రూ.ఐదు లక్షలు అందజేత**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.5 లక్షలను మంత్రి లోకేష్‌కు గోవిందరావుతో కలిసి ఆయన అనుచరులు అందజేశారు. బామిడి రాజు, శ్రీరామ్‌రమణ, పద్ద లోకేష్, గుంపు భాస్కరరావు, రెంటికోట మాధవరావు రూ.లక్ష చొప్పున సమకూర్చారు. వీరిని లోకేష్ అభినందించారు.



# 27న పీవోడబ్ల్యూ జిల్లా మహాసభలు




పలాస, సెప్టెంబరు 19(వార్త): ప్రగతిశీల మహిళా సంఘం ఏడో జిల్లా సభ ఈనెల 27న శ్రీకాకుళంలోని ఇలిసిపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో జరపనున్నట్లు ఆ సంఘ జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ తెలిపారు. బుధవారం ఆమె పలాస మండలం మాకనపల్లిలో జిల్లా సభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై సాగుతున్న హత్యలు, అత్యాచారాలు, పీడనలు, వివక్షత, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదామన్నారు. పురుషాధిక్యతకు వ్యతిరేకంగా పోరాడే మహిళా సంఘాల అవసరాన్ని గుర్తించి, కార్మిక, కర్షక సోదర సోదరీమణులతో కలిసి పోరాటాల్లో భాగమైందన్నారు. పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సవలాపురపు కృష్ణవేణి అధ్యక్షతన జరగనున్న మహాసభలకు ప్రారంభకులుగా పీవోడబ్ల్యూ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగాభవాని, ప్రధాన వక్తగా పీవోడబ్ల్యూ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, వక్తలుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.రమణి విచ్చేస్తాన్నారు.కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు హేమ, కె.జానకమ్మ, పి.సావిత్రమ్మ, పుణ్యవతి, పి.సరస్వతి జానకమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోకా జూనియర్ కళాశాలకు మొక్కలు అందించిన రెడ్‌క్రాస్






గార, సెప్టెంబరు 19(వార్త): గార మండలం కె.మత్స్యలేశం(పోర్ట్ కళింగపట్నం) శ్రీ కోకావారి జూనియర్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ(శ్రీకాకుళం) వారి ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అప్పలరామ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో రెడ్ క్రాస్ సంస్థ వారు తమ సొంత ఖర్చులతో మొక్కలు నాటారు. విద్యార్థులకు ప్రాథమిక చికిత్సపై రెడ్ క్రాస్ వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ, ఏంసీ మెంబర్ బి.చిన్మయరావు, సిబ్బంది పవన్, వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ ఇందిర, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాన్ ఖాతా నుంచి పాక్షిక ఉప సంహరణను అనుమతించండి

కొత్తూరు, సెప్టెంబరు 19(వార్త): తమ ప్రాన్ ఖాతా నుంచి పాక్షిక ఉపసంహరణకు చేసుకున్న దరఖాస్తులను సబ్‌ట్రెజరీ వారు పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరారు. దరఖాస్తు చేసి 20 రోజులు దాటిందని వారు వాపోయారు. సబ్ ట్రెజరీ వారు తక్షణమే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ కొత్తూరు మండల శాఖ కోరింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి బోడ శ్రీను ఆధ్వర్యంలో కొత్తూరు ఉప ఖజానాధికారికి వినతిపత్రం అందజేశారు. పరిష్కరించకుంటే సబ్ ట్రెజరీ ముందు నిరసన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అవలంగి శోభన్‌బాబు, కరకవలస విజయ్‌కుమార్, ఆర్థిక కార్యదర్శి వీరభద్రరావు, దినేష్, కృష్ణ, బాలకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.





## అవలంగిలో లడ్డూ వేలం

సారవకోట, సెప్టెంబరు 19(వార్త): సారవకోట మండలం అవలంగి గ్రామంలో గణేశ్ ఉత్సవాలు ఘనంగా జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి లడ్డు వేలం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన జోగులు రూ.18,500లకు దక్కించుకున్నట్లు తెలిపారు.

## నిలిచిన సెంట్రల్ లైటింగ్ పనులు



నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త): నరసన్నపేటలో గత ప్రభుత్వ హయాంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు సుమారు రూ.కోట్ల నిధులు కేటాయించి పనులు చేపట్టారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేర జరగాల్సి ఉన్న ఈ పనులు కేవలం ఒక కిలోమీటర్ పరిధి మేరకే పూర్తి చేశారు. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ఈ పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చల్లబడిన వాతావరణం



జలుమూరు, సెప్టెంబరు 19(వార్త): జలుమూరులో ఒక్కసారిగా వాతావరణం చల్లబడినట్లు స్థానికులు తెలిపారు. కొద్ది రోజులుగా ఎండ ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు గురువారం కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం లభించింది.

## 155 మందికి నేత్ర పరీక్షలు

వంగర, సెప్టెంబరు 19(వార్త): తిరుపతిలోని నవజీవన్ సేవా సంస్థ వైద్యుడు కె.శ్రీధర్‌ఆచార్య వారి ఆర్థిక సహకారంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖ పట్నం వారితో వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ వద్ద గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రుత్తల సురేష్ 155మందికి తనిఖీ చేయగా, 66 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో వంగర పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుస్మిత దయానా, స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సాదెం వెంకటరమణ, శంకర్ ఫౌండేషన్ క్యాంపు ఇన్‌చార్జి సీహెచ్ వెంకటరమణ, వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ కనగల పారినాయుడు, సీలంకి చక్రపాణి, ఎం.నేతాజీ, స్పందన సభ్యులు బి.గణపతి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆధ్యాత్మిక కుసుమం జోగినాయుడు మృతి



కొత్తూరు, సెప్టెంబరు 19(వార్త): భజనమండళ్ల గురువు కొత్తూరు మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన చోడ వరపు జోగినాయుడు గురువారం ఉదయం స్వర్గస్తులయ్యారు. సమరసతా సేవ ఫౌండేషన్, అరసవెల్లి కేంద్రంగా జిల్లాలోని అనేక భజన బృందాలకు తనదైన రీతిలో శిక్షణ ఇవ్వడమే కాకుండా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన విశేష కృషి చేశారు.

చోడవరపు జోగినాయుడు మరణంపై విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష, కార్య దర్శులు, జిల్లాలోని కళాకారుల సంఘం ప్రజలు ప్రతినిధులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## మురుగు కూపంలా పంట కాలువ

నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త): ఉర్లాంలోని మార్కెట్ కూడలికి ఆనుకుని ప్రవహిస్తున్న చింతపుట్టి పంట కాలువ వ్యర్థాలతో మురుగుకూపంలా మారింది. దీంతో చింతువానిపేట, మతలబుపేట, జగ్గునాయుడుపేట, ఉర్లాం గ్రామాల్లోని వందలాది ఎకరాలకు సాగునీరు సక్రమంగా అందడం లేదని రైతులు వాపోతున్నారు. దుకాణదారులు వ్యర్థాలను కాలువలో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దండు లక్ష్మీపురంలో జంగిల్ క్లియరెన్స్



పోలాకి, సెప్టెంబరు 19(వార్త): దండు లక్ష్మీపురం పంచాయతీలోని ప్రధాన రహదారికిరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టామని ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఇటీవల స్థానిక పంచాయతీ వాసులు సమస్యను తన దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ పనులను చేపట్టడం జరిగిందని వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మందస, సెప్టెంబరు 19(వార్త): మందస మండలంలోని కొన్ని ప్రాంతాలకు ఈనెల 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.యోగీశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎల్.యోగి చెప్పారు. ఉద్దానం, హొన్నాళి ఫీడర్లకు సంబంధించి విద్యుత్ వైర్లకు ఆనుకుని ఉన్న చెట్లు, కొమ్మలు తొలగిస్తామన్నారు. భేతాళపురం, రట్టి, సువర్ణాపురం, హరిపురం టౌన్, బాలిగాం, సిరిపురం, బుడారిసింగి, పొత్తంగి తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## 22న మందసలో మెగా రక్తదాన శిబిరం

మందస, సెప్టెంబరు 19 (వార్త): మందసలో ఈ నెల 22న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు సూర్యోదయ స్కూల్, అగ్నిగంగ జ్యూయలర్స్ ప్రతినిధి మోణంగి మధుబాబు తెలిపారు. నవతరం సేవాసంఘం సౌజన్యంతో మిషన్ తలసేమియాలో భాగంగా అగ్రహారం వీధిలో గల సూర్యోదయ స్కూల్ ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9949003521, 8919141746 అనే ఫోన్ నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## కొట్టిశలో అన్న సంతర్పణ

వంగర, సెప్టెంబరు 19(వార్త):గణేష్ ఉత్సవాల్లో భాగంగా కొట్టిశ గ్రామంలో అన్న సంతర్పణ నిర్వహించారు. ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్‌ముఖర్జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఆ గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డెంగ్యూ అనుమానిత కేసు నమోదు





నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త): నరసన్నపేటలోని మారుతీనగర్‌లో డెంగ్యూ అనుమానిత కేసు గుర్తించామని మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ రమణ గురువారం తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుంచి వచ్చిన ఒక కుటుంబం జ్వరాల బారిన పడడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారని తెలిపారు. ఈమేరకు ఈ కేసును రిమ్స్‌కి రిఫర్ చేశామన్నారు.

**ముమ్మరంగా శానిటేషన్..**

మారుతినగర్, కోవెల వీధిలో డెంగ్యూ అనుమానిత కేసులు నమోదు కావడంతో మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈ సమాచారాన్ని పంచాయతీ ఈవో ద్రాక్షాయణికి అందించడంతో ఆమె అప్రమత్తమయ్యారు. ఆయా ప్రాంతాల్లో గురువారం బ్లీచింగ్ పౌడర్, లార్వా నివారణకు మందులను పిచికారీ చేయించారు. ఎక్కడైనా ఏవైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం






జలుమూరు, సెప్టెంబరు 19(వార్త): జలుమూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛతే హి సేవ చేపట్టామని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపారు. గురువారం ఈ మేరకు స్థానిక సిబ్బందితోపాటు పలువురు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రాంగణంలోని పనికిరాని మొక్కలను తీసివేశారు. వచ్చే నెల రెండో తేదీ వరకు మండలంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన తెలిపారు.

**నరసన్నపేట:** పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నరసన్నపేట సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం 'స్వచ్ఛతే హీ సేవ' కార్యక్రమాన్ని ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చర్యలు



మందస, సెప్టెంబరు 19 (వార్త): ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని మందస ఎస్ఐ ఎస్.కె.ఖాదర్‌బాషా హెచ్చరించారు. గురువారం ఆయన హరిపురంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలు విడిచి పెట్టే సమయాలలో రహదారులపై యువత ఈవ్ టీజింగ్ చేస్తున్నట్టు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపై తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్, లైసెన్సులు లేని, ముగ్గురేసి చొప్పున వెళ్తున్న ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేశారు. పోలీసులకు చిక్కిన యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్లు లేకుండా అతివేగంగా ద్విచక్ర వాహనం నడిపే వారిని హెచ్చరించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారి నుంచి అపరాధ రుసుము వసూలు చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్స్ వాడరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## యోగా పోటీలకు సాయి జగదీష్

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 (వార్త): జ్ఞానభారతి సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థి పాలేపు సాయి జగదీష్ చెన్నైలో జరుగుతున్న యోగా పోటీకు గురువారం బయలుదేరి వెళ్లారు. ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం విద్యార్థికి ఆల్ ద బెస్ట్ చెబుతూ "విజయోస్తు" కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఈవో జోహార్ ఖాన్ విద్యార్థి సాయి జగదీశ్ కి అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబీ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ పండా తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అర్ధాంతరంగా నిలిచిన చిల్డ్రన్స్ పార్క్

నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త): నరసన్నపేటలోని ఇందిరానగర్ వద్ద నిర్మించిన ఎర్రంనాయుడు చిల్డ్రన్స్ పార్క్ కోర్టు వివాదంలో చిక్కుకోవడంతో పనులు నిలిచిపోయాయి. గతంలో బగ్గు రమణమూర్తి ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికోసం టూరిజం శాఖ నుంచి రూ. 34 లక్షలు నిధులు కూడా కేటాయించారు. అయితే ఈ ప్రాంతంలో కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు కొందరు దీనిని పడగొట్టడంతో పనులు నిలిచిపోయాయని స్థానికులు అంటున్నారు.



# రుణాలు శత శాతం వసూలు చేయండి



వంగర, సెప్టెంబరు 19(వార్త): రుణాలు శత శాతం వసూలు చేయాలని రాజాం ఏరియా వెలుగు కోఆర్డినేటర్ ఎ.చిరంజీవి.. సీసీలు, వీవోఏలను ఆదేశించారు. గురువారం ఆయన వంగర మండల మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించారు. సీసీలు, వీవోఏలతో సామాజిక పెట్టుబడి నిధి, స్త్రీ నిధి, హెచ్‌డీఐఎఫ్, ఉన్నతి రుణాల వసూలుపై సమీక్షించారు. అర్హత గల ఎస్సీ, ఎస్టీ సభ్యులకు ఉన్నతి పథకం కింద వడ్డీ లేని రుణాలు అందించాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి సీడ్ క్యాపిటల్ కింద ప్రతీ సభ్యురాలికి రూ.40000/- చొప్పున 80మందికి ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని ఆదేశించారు. మండలంలోని 1004 సంఘాలు, 11318 మంది సభ్యుల వివరాలు ఎన్ఆర్ఎల్ఎం వారు అమలు చేసిన లోకోస్ యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. లక్‌పతిదీదీ కింద 1004 సంఘాల్లో 2008 మందిని ఎంపిక చేసి, వారికి అవసరమైన నిధులను జీవనోపాధి కార్యక్రమాల ఏర్పాటుకు అందించాలన్నారు. ప్రతీ కుటుంబం సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఆదాయం సంపాదించేటట్లు కృషి చేయాలని తెలియజేశారు. వీరి ఆదాయ వ్యయాలను ప్రతీ 3 నెలలకు అజీవిక రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. సంఘ సభ్యుల పొదుపు డబ్బులను వారి అవసరాలకు ఉపయోగించుకునేలా, అంతర్గత అప్పులు ఇచ్చుకొనుటకు బ్యాంక్ అధికారులతో మాట్లాడి పొదుపులు విత్ డ్రా అయ్యేట్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాబ్స్ విభాగానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో 19 నుంచి 30 ఏళ్లలోపు ఉండి, డిగ్రీ చదువుకుని, 5.7 అడుగుల ఎత్తు ఉన్న నిరుద్యోగ యువకులను గుర్తించి సెంచూరియన్ యూనివర్సిటీ, విజయనగరంలో 3 నెలల పాటు జరిగే సెక్యూరిటీ ఆఫీసర్ శిక్షణకు పంపించాలని సూచించారు. ఈ శిక్షణ లో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తారన్నారు. శిక్షణ అనంతరం కృష్ణపట్నం పోర్టులో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ సమీక్షలో ఏపీఎం మీసాల చక్రపాణి, ఎఫ్‌పీవో ఏపీఎం టి.మంగమ్మ పాల్గొన్నారు.

# 22న కొర్లాంలో రైలు నిలుపుదల సాధన కమిటీ సమావేశం



సోంపేట, సెప్టెంబరు 19(వార్త): బారువ (కొర్లాం) రైల్వేస్టేషన్లో ప్యాసింజర్ తప్ప మిగతా ఏ రైళ్లు ఆగడం లేదని రైలు నిలుపుదల సాధన కమిటీ కన్వీనర్ రత్నాల శ్రీనివాస్ వాపోయారు. బారువ రైల్వేస్టేషన్ పరిధిలో సోంపేట మండలంలోని 23 పంచాయతీల పరిధిలో 70 గ్రామాల ప్రజలు ఆధారపడి ఉన్నారన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ స్టేషన్‌పై నాటి నుంచి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీల నేతల నిర్లక్ష్యం వహించారన్నారు. దీంతో ఈ ప్రాంతీ యులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, ఈ నేపథ్యంలో ఇక్కడ కొన్ని ప్రధాన రైళ్లకు స్టాపేజీలు కల్పించాలన్న ఉద్దేశంతో రైలు నిలుపుదల సాధన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం కొద్దిరోజుల క్రితం వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశామని, ఈ గ్రూపు ద్వారా సభ్యుల కోరిక మేరకు ఈనెల 22న (ఆదివారం) బాల కృష్ణ జూనియర్ కళాశాల, కొర్లాం వద్ద సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో 23 పంచాయతీ పరిధిలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా రాజకీయాలకతీతంగా హాజరుకావాలని ఆయన కోరారు.

ఈ స్టేషన్‌లో రైళ్లకు స్టాపేజ్‌లు ఇవ్వాలని గడచిన మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతీయులు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులకు, రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. మేధావులు, విద్యావంతులు, ఉద్యమకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు.



## ఎస్టీ దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగించాలి

జలుమూరు, సెప్టెంబరు 19(వార్త): జిల్లాలో ఉన్న ఆదివాసులకు రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆది వాసీ పరిరక్షణ సంఘ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వాబ యోగి ఆరోపించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడా రు. శ్రీకాకుళం కలెక్టరేట్‌లో సుమా రుగా 500మందికి పైగా ఎస్టీ దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారికి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వమే అడ్డు ఉంటుందని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఆదివాసీలకు న్యాయం చేయాలనే ఆలోచన ఉంటే తక్షణమే నకిలీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీ నిలబెట్టు కోవాలని, తక్షణమే మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ స్థాపించాలని కోరారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవోలు





వంగర, సెప్టెంబరు 19(వార్త): శ్రీహరిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో పి.ప్రవీణ్ కుమార్ గురువారం సందర్శించారు. రికార్డ్స్ పరిశీలించారు. ఎంఈవో-2 వై.దుర్గారావు వంగర ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వండిన వంటకాలను, పాఠశాల రికార్డులను పరిశీలించారు.

చెక్ లిస్ట్ ప్రాప్తికి అన్ని రికార్డులు సిద్ధం చేసుకోవాలని, ఎఫ్ఏ వన్ మార్కులను పోస్ట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్య క్రమంలో హెచ్‌ఎం వై.రామకృష్ణ, గోవిందరావు, మల్లేశ్వరరావు, పి.శారద తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీలో వ్యర్థాలతో అవస్థలు



నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త): నరసన్నపేట సీహెచ్సీ ప్రాంగణంలో వృథాగా బిల్డింగ్ మెటీరియల్‌తో పాటు వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానిక కేంద్రానికి వస్తున్న రోగులతో పాటు పలువురు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు ఇవి ఇబ్బందికరంగా మారుతున్నాయి. వాహనాలన్నీ ప్రాంగణం ఎదుట నిలిపి వేస్తుండడంతో అత్యవసర సమయాలలో 108 వాహనం కూడా లోపలికి వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి. దీనిపై స్పందించాలని రోగులు కోరుతున్నారు.

## అధ్యాపకుల ఆందోళన



నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త): ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియమించడం పట్ల స్థానిక అధ్యాపకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గురువారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక అధ్యాపకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో నెంబర్ 42 తీసుకుని వచ్చిందని ఇది రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు



బూర్జ, సెప్టెంబరు 19(వార్త): పౌష్టికాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లబిస్తుందని, ప్రధానంగా రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నం తెలిపారు. పౌష్టికాహార మాసోత్సవాలను గురువారం మామిడివలస అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనతను నివారించడానికి గుడ్లు, ఆకుకూరలు, కూరగాయలు, డ్రైఫ్రూట్స వంటి వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది అలేఖ్య, ఏఎన్ఎమ్ లత, మహిళా సంరక్షణ కార్యదర్శి రమ, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు ఎ.లక్ష్మి, కేవీ లక్ష్మి, ఎన్.రమణమ్మ, కె.పాప, ఎస్.వరలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అరకబద్రలో పోషణ మహోత్సవం



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 (వార్త):** అరకభద్ర గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వుండే ఆహార పదార్థాలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, ప్రధానోపాధ్యాయులు, సూపర్వైజర్ నీలవేణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అన్నప్రాసన, సీమంతాలు కార్యక్రమం జరిపించారు.

## పుస్తెల తాడు చోరీ

**ఆమదాలవలస, సెప్టెంబరు 19(వార్త):** రామచంద్రాపురం పంచాయతీ ఆనందపురం కాలనీకి చెందిన చింతాడ వెంకటరమణ (75) తన భార్యతో కలసి పాలకొండ వెళ్లా డు. తిరుగు ప్రయాణంలో ఆమదాల వలస ఫ్లైఓవర్ దిగువున ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద బస్సు దిగారు. అక్కడ నుంచి పట్టణంలో ఉన్న తన కుమారుడి ఇంటికి వెళ్లేం దుకు ఆటో కోసం వేచి చూస్తుండగా ఇద్దరు వ్యక్తులు వచ్చి వారిని ఆటోలో ఎక్కించుకున్నారు. కొంతదూరం వెళ్లాక వెంకటరమణ భార్య మెడలో ఉన్న సుమారు రెండు తులాల పావు పుస్తెల తాడును తస్కరించి వారిని మార్గ మధ్యలో విడిచిపెట్టి వెళ్లిపోయారు. దీంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.వెంకటేష్ తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసన

**టెక్కలి, సెప్టెంబరు 19 (వార్త):** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీపై బెదిరింపులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ గురువారం టెక్కలిలో ఇందిరాగాంధీ కూడలిలో కేంద్రమాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, డీసీసీ మాజీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు, కాంగ్రెస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలి పారు. అనంతరం డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోత మధుసూధనరావు, సనపల అన్నాజీ, చక్రవర్తిరెడ్డి, వెంకట్రావు, మంత్రి నర్సింహమూర్తి, పొట్నూరు ఆనందరావు, టీబీజీ గుప్త, సూర్యకుమారి, కిరణ్ పాల్గొన్నారు.






## 187 విద్యార్థులకు నేత్ర పరీక్షలు

**హిరమండలం, సెప్టెంబరు19 (వార్త):**నేత్రవ్యాధుల సంభవించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తూరు నేత్ర వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య అన్నారు. గురువారం మండలంలో చొర్లంగి పిహెచ్‌సి పరిధిలో అవలంగి జెడ్పీహెచ్ పాఠశాలలో 187 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు బి.గొల్లవాడు ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు 11 మంది విద్యార్థులు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని, వారికి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఉచితంగా కళ్లద్దాలు అందజేయటం జరుగుతుందన్నారు. మరో 45 మంది విద్యార్థులు నేత్ర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు గమనించి వారికి మందుల అందజేయటం జరిగిందన్నారు. నేత్ర వ్యాధుల పట్ల విద్యార్థులు అలసత్వం వహించవద్దని, నేత్రవ్యాధులు సంభవించకుండా ఆకుకూరలు, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, నీరు అధికంగా తీసుకోవాలన్నారు. ఈయనతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, చొర్లంగి పిహెచ్‌సి సిబ్బంది ఉన్నారు,




## మెరుగైన ఫలితాలకు కృషి చేయండి

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 (వార్త):** స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపాల్ వి.శంకర్రావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు క్రమ శిక్షణ విషయంలో అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులు కళాశాలలో గడిపే సమయం కంటే తల్లిదండ్రుల వద్దనే ఎక్కువ ఉంటున్నారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అలాగే ఇంటి వద్ద కళాశాలకు వచ్చి వెళ్లే సమయాలలో విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తుండాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రక్రియలో సహకరించాలని కోరారు. సమావేశంలో అధ్యాపకులు పి.సుధాకర్ ఎన్ బాపూజీ, బి కరుణాకర్ రావు, వై జనార్దన్ రావు, జానకిరామ్, కిరోమని, తదితరులు పాల్గొన్నారు.

## 'భూస్వామికి అధికారులు కొమ్ముకాస్తున్నారు'

**జలుమూరు, సెప్టెంబరు 19 (వార్త):** ఎస్టీ మాకివలస గిరిజన గ్రామంలో ఉన్న భూములు అన్నింటికీ సర్వే చేపట్టాలని స్థానిక గిరిజనులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. 290 ఎకరాలు సర్వే చేయకుండా ఆదివాసులకు ఇచ్చిన పోడు వ్యవసాయ భూమిని మాత్రమే సర్వే చేస్తున్నారని, భూస్వామికి రెవెన్యూ అధికారులు కాపుకాస్తున్నారని, దీనిపై తాము న్యాయపోరాటం చేస్తున్నామన్నారు.

## శ్రీహరిపురం ఆర్ఆర్ కాలనీలో అధికారుల సందర్శన



**వంగర, సెప్టెంబర్ 19 (వార్త):** శ్రీహరిపురం ఆర్ఆర్ కాలనీని డిప్యూటీ కలెక్టర్ సందీప్ కుమార్‌తో పాటు జడ్పీటీసీ ప్రతినిధి కె.సుదర్శనరావు తదితరులు సందర్శించారు. గ్రామంలోని స్మశానానికి ప్రహరీ నిర్మించాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలను జడ్పీటీసీ ప్రతినిధి అధికారులను కోరారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో త్రినాధరావు, తహశీల్దార్ ధర్మరాజు, గ్రామసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా స్కూల్లో స్వచ్ఛత హీ సేవ

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 (వార్త):** పురపాలక సంఘంలో స్వచ్ఛ తా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బెల్లుపడ జంక్షన్ లోని కస్తూరి బా విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శిరీష విద్యార్థులకు పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్, సచివాలయ వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి డీఎస్సీ స్టడీ మెటీరియల్స్



**పాతపట్నం, సెప్టెంబర్ 19 (వార్త):** మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎంజీఆర్ మెగా డీఎస్సీ ఫ్రీ కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ రేగేటి చంద్రమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీకాకుళం కార్యదర్శి బుర్రె కుమార రాజు పాతపట్నం శాఖ గ్రంథాలయానికి గురువారం డీఎస్సీ, టెట్ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంధాలయ అధికారి కాళ్ల రాజు, విశ్రాంత జూనియర్ అసిస్టెంట్ చిరంజీవులు, మెళియాపుట్టి గ్రంథాలయ అధికారిని ఆర్.అనురాధ పాల్గొన్నారు. అలాగే కొరికాన కాంపిటీషన్ అకాడమీ నిర్వాహకులు సైతం టెట్, డీఎస్సీ స్టడీ మెటీరియల్స్ పాతపట్నం శాఖా గ్రంథాలయానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తరలింపుపై కేసు



**భామిని, సెప్టెంబర్ 19 (వార్త):** వంశధార నది నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను బత్తిలి పోలీసులు తాలాడ కూడలి వద్ద పట్టు సీజన్ చేశారు. వంశధార నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌పై ఇసుకను పెద్దదిమిలి గ్రామానికి చెందిన వి.సుధాకర్ తరలిస్తున్నాడని, అతనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

## మద్యం స్వాధీనం

**వంగర, సెప్టెంబర్ 19 (వార్త):** అరసాడ గ్రామంలో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న ఒక వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ శంకర్ తెలిపారు. అతని నుంచి ఏడు బీర్ బాటిల్లు, మూడు మద్యం సీసాలను పట్టుకున్నట్లు చెప్పారు.





# గుర్రపు డెక్కతో నిండిన చెరువు

**నరసన్నపేట, సెప్టెంబరు 19 (వార్త):** నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ వెనుక ఉన్న చెరువు మొత్తం గుర్రపు డెక్కతో నిండిపోయింది. దీంతో పంటపొలాలకు సాగునీరు అందే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. వంశధార అధికారులు దృష్టి సారించి గుర్రపు డెక్క తొలగించి సాగునీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**పలాస, సెప్టెంబర్ 19(వార్త):** మొగిలి పాడు జాతీయ రహదారి వద్ద బుధవారం అర్ధరాత్రి జరి గిన రోడ్డు ప్రమాదంలో వీఆర్ఎల్ ట్రాన్స్పోర్ట్ కంపెనీలో పనిచేస్తున్న సందీప్ కుమార్ (40) మృతి చెందారు. జాతీయ రహదారి మొగిలిపాడు రోడ్డు వద్ద గుర్తు తెలి యని వాహనం ఢీకొనడంతో ఆయన మృతి చెందాడు. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన మృతుడు విఆర్ఎల్ ట్రాన్స్పోర్ట్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు జీడిపప్పును రవాణా చేయడానికి వచ్చి బుధవారం రాత్రి మొగిలిపాడు వద్ద తన వాహనం ఆపి బహిర్భుమికి వెళుతుండగా ఓ వాహనం ఢీకొంది. ఇదే కంపెనీలో పని చేస్తున్న మంజీ దర్సింగ్ అనే డ్రైవర్ విషయాని గుర్తించి తీవ్ర గాయాలతో ఉన్న ఆయన్ను ప్రభు త్వ ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకపోయింది కాశీబుగ్గ సీఐ డి.మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.




## ఐఐఐటీలో స్వచ్ఛతా హీ సేవా

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 19 (వార్త):** శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగా శాఖ సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి మాట్లాడారు. మానవ జీవితంలో యోగా అంతర్భాగం కావాలన్నారు. యోగా విభాగ అధ్యక్షుడు డా.జి.ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ క్రియ చేయడం వల్ల జలుబు, దగ్గు, సైనస్, మైగ్రేన్, డస్ట్ ఎలర్జీ, త్రోట్ ఇన్ఫెక్షన్ వంటివి ఉంటే తగ్గుతాయన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.పెద్దింటి ముకుం దరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ సేవా పథకం ఆధ్వ ర్యంలో ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛ తా హీ సేవా కార్య క్రమాన్ని వర్సిటీలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి రోజూ సృజనాత్మకతకు సంబం ధించిన అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.రమేష్, సీహెచ్ పోలిరాజు, కె.అర్చన పాల్గొన్నారు.

## స్వాభిమాన్ ప్రత్యేక గ్రీవెన్స్ వాయిదా

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19 (వార్త):** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరగనున్న విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం కొన్ని కారణాల వల్ల ఈనెల 27వ తేదీకి వాయిదా వేస్తున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఆరోజు ఉద యం పది గంటల నుంచి 12 గంటల వరకూ జిల్లా పరిషత్ సమావేశ మంది రంలో వినతులు స్వీకరిస్తామన్నారు. దీన్ని విభిన్న ప్రతిభావంతులు గమనిం చాలని కోరారు.

## కుమార్ నాయక్‌కు జాతీయ అవార్డు



**పలాస, సెప్టెంబర్ 19(వార్త):** జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీ య, జిల్లా, గ్రామీణ స్థాయిలో విశేష సేవలు అందిస్తున్నందుకు గాను డాక్టర్ కుమార్ నాయక్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా హైదరాబాద్‌లో గురువారం ఎక్సలెన్స్ 24 అవార్డును అందుకున్నారు. ఒక వ్యక్తి ఇన్ని సంఘాల్లో వివిధ హోదాల్లో ఉంటూ నిత్యం సేవలందిస్తూ ముందుకు సాగడం ప్రశంసనీయమని గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిలంత్రోఫిక్ సొసైటీ జాతీయ అధ్యక్షులు అద్దంకి రాజా, బి.జె.పి. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేష సాయి తదితరులు పాల్గొన్నారు. జనవరి 2024న రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో సేవలు అందించినందుకు గాను నాగాలాండ్ గవర్నర్ గణేషన్ చేతుల మీదుగా 'ప్రశంసా పత్రం' గతంలో అందుకున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ పనిచేసిన అనిల్ చంద్ర పునేఠా, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగో చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఘనత డాక్టర్ కుమార్ నాయక్ దక్కింది. ఎక్సలెంట్ అవార్డు రావడం పట్ల కవి, రచయిత తెప్పల కృష్ణమూర్తి, బెండి కాళిదాసు, శివ జ్యోతి, వంకల రాజారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**పలాస సెప్టెంబర్ 19 (వార్త):** బ్రాహ్మణతర్లా 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణతర్ల, లక్ష్మీపురం, వెంకటాపురం, అనంతగిరి, ఉంద్రుకుడియా, మోగులుపుట్టి, కైజోల, మహాదేవపురం, టెక్కలిపట్నం, కేశు పురం, బంటుకొత్తూరు, కేదారిపురం, పెదంచల, చినంచల, అమలకుడియా, ఈదురాపల్లి, పూర్ణభద్ర పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# క్రీడలతో ఆరోగ్యం

* ఎంపీపీ మేనక, జెడ్పీటీసి బుచ్చిబాబు
* మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు

**హిరమండలం, సెప్టెంబరు 19 (వార్త):** విద్యార్థులకు క్రీడలు మంచి ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని ఎంపీపీ తూలుగు మేనక, జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబులు అన్నారు. గురువారం కల్లట పంచాయతీలోని కార్మెల్ పాఠశాల ఆవరణలో మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు ప్రారంభించారు. ఈ మేరకు క్రీడా పతాకాన్ని ఎంపీపీ ఎగురవేయగా, క్రీడా జ్యోతిని జెడ్పీటీసి వెలిగించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపోందించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబుతో పాటు మండలంలో పది ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. గ్రిగ్స్ క్రీడల్లో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావు, పీడి ఈ.జ్యోతిలతో పాటు కల్లట సర్పంచ్ లావేటి లీలావతి తదితరులు పాల్గొన్నారు.





## పంటలకు చీడపురుగులు సోకకుండా చర్యలు

**హిరమండలం, సెప్టెంబరు 19 (వార్త):** రైతులు వేసిన వరి పంటకు చీడ,పీడ పురుగులు సోకకుండా పొలం గట్లుపై బంతి,కంది మొక్కలు నాటాలని వ్యవసాయాధికారి బి.సంధ్య సూచించారు. గురువారం కిట్టాలపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులకు చీడ, పీడ వ్యాధులు సోకకుండా ఉండేందుకు సలహాలు,సూచనలు చేశారు. కంది, బంతి మొక్కలు ఏపుగా పెరగకుండా ఉండేందుకు మొక్కగా పెరి గిన తరువాత పైన తుంచాలని ఆమె సూచించారు. దీని వలన మొక్కలకు కొమ్మ లు ఏపుగా పెరిగి వరికి సోకాల్సిన కీటకాలు బంతి, కంది మొక్కలకు సోకుతా యన్నారు. రైతులే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్కువ ఖర్చుతో అధికదిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో పొలంబడి నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఎఫ్‌పిఐ సువర్ణకుమారి, రైతులు ఉన్నారు.



## హిరమండలంలో అన్నదానం

**హిరమండలం, సెప్టెంబరు19 (వార్త):** హిరమండలం మేజర్‌పంచా యతీ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు ముగింపులో భాగంగా కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. గురువారం మేజర్‌పంచాయతీ పరిధిలో అంగూరు వీధి యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి సుమారు 5 వేల మంది ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే పెద్దకోరాడ వినాయక ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానానికి సుమారు 4 వేల మంది ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక ఆలయంలో ఆలయ అర్చకులు జోశ్యుల సంతోష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## చెరువులను మినీ రిజర్వాయర్లుగా అభివృద్ధి చేయాలి



**పలాస, సెప్టెంబర్ 19 (వార్త):** జిల్లాలోని చెరువులను మినీ రిజర్వాయర్లుగా అభివృద్ధి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీన ఢిల్లీరావు, సంఘం న్యాయ సలహాదారు, ఉత్తరాంధ్ర జర్నలిస్టుల సమాఖ్య అధ్య క్షులు చౌదరి లక్ష్మణరావు, సంఘం ప్రతినిధి, ధర్మాన వెంకట రమణ, మహిళా విభాగం అధ్యక్షురాలు, బద్రి సీతమ్మ, సంఘం సభ్యులు, కాళ్ల తిరుమల రావు, తల గాన గంగయ్యలు డిమాండ్ చేశారు. గురువారం పలాసలో వారు విలే కరుల సమావేశంలో మాట్లాడారు. భారీ సాగునీటి ప్రాజెక్టులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవని, వివాదాలు కూడా తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. భారీ ప్రాజెక్టులు నిర్వహణ కూడా కష్టతరమన్నారు. జిల్లా భౌగోళిక, నైసర్గిక స్వరూపం భారీ సాగునీటి ప్రాజెక్టులకు అనుకూలం కాదని గతంలో ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారని వారు గుర్తు చేశారు. వంశధార, ఆఫ్ షోర్ వంటి భారీ ప్రాజెక్టులు నేటికీ పూర్తి చేయలేకపోయిన విషయాన్ని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. చెరువులను మినీ రిజర్వాయర్లుగా అభివృద్ధి చేస్తే వరదల నివారణ సాధ్యం అవుతుందని, రైతుల పంట పొలాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.

## డాక్టర్ పాలిశెట్టికి సన్మానం

**శ్రీకాకుళం, సెప్టెంబరు 19 (వార్త):** జేసీఐ సెనెటర్ డాక్టర్ పాలిశెట్టి మధుబాబుకు యునైటెడ్ ఎన్జీవో మణికంఠ ఆధ్వర్యంలో స్థానిక 99 స్వేర్ హెటల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామా జిక, సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మధుబాబు ముందుంటారన్నారు. మధుబాబు మాట్లాడుతూ డేస్ప్రింగ్ యూనివర్సిటీ ద్వారా బిహెచ్ఆర్ఎస్ కొంతమందిలో నన్ను సెలెక్ట్ చేసి గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. న్యూ బ్లడ్ బ్యాంక్ వ్యవస్థాపకులు మణికంఠకు కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రోత్సహిస్తున్న యునైటెడ్ ఎన్జీవో పెద్దలు జోగి నాయుడు, సాయిబాబా, జయశ్రీరామ్, డాక్టర్ ప్రభు, సాయి, రాజశేఖర్, యునైటెడ్ ఎన్జీవోస్ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నటుకుల మోహన్, సురంగి మోహన్ రావు, సంతోష్ దూసి, మణిశర్మ, కళావతి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.






## ఎల్ఎన్‌పేటలో బీజేపీ సభ్యత్వ నమోదు

**ఎల్ఎన్‌పేట, సెప్టెంబరు 19 (వార్త):** బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి వాన సోమేశ్వరావు ఆధ్వర్యంలో ఎల్ఎన్‌పేట మండలంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రధాని మోదీ చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పలువురు బీజేపీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు సాధు కిరణ్ కుమార్. శ్రీకాకుళం జిల్లా ఐటీ కన్వీనర్ రావాడ పురుషోత్తం, బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413